చెంగలమ్మ నేలకు, తల పగిలి పడిపోవడంల్లో ఆమెను పట్టు కున్నవాడై తనయొడిలో పెట్టుకుని తనసంచిలోని నీళ్ల ఆమె ముఖాన కొడుతూ రిచ్చపోసాగాడు. రిచ్చపాటులో నా ప్రేమకు పరమావధి ఇదియేనా ? నా విజయానికి తుదిఫలితమిదేనా ? బ్రతుకవూ ? చెంగలమ్మ ! బ్రతిమలాడినట్టి ఆమె గెడ్డం పట్టుకు ముఖము కనుగోసాగాడు.

చెంగలమ్మ ఆలాతన కనుదోయి తెరచి "వచ్చేవా ? నీదేనా విజయం ?" యని అడిగింది కడాపటి యుసురు విడుస్తూ !

యోధుడు మనదే—నాదే అంటూ తన మొలనున్న బాకుతో రొమ్ముమన గుచ్చుకు రుధిరమార్గాన్నే వైకుంఠ సదనము చూరగొన్నాడు.

గుడిసె ముంగిట తాళఫల పతన మెప్పటివలెనే తఫీ తఫీ మని విప్లవపు ప్రేలుడు గుండుల్లా ధ్వనిచేస్తూనేయుంది కాని గుడిసెపైన నరమానవుల గుండెలు రెండుమాత్రం తిరిగి ధ్వనించలేదు.

.... .... .... .... ....

# కవిత్వాపుటీడు

సర్వసాధారణంగా తల్లులులేని పిల్లలు, మేనత్తలదగ్గతో మేన మామ దగ్గతో పెరుగుతూ ఉంటారు. అలాపెరిగే వాళ్ళలో వొకడు "విశ్వంభరుడు."

విశ్వంభరున కన్నీపోగుచేస్తే ఆరేళ్లు. కాని ఆరోనెల్లోనే "అత్తమాంవ" అనడం వచ్చింది. "ఉంగ" తోటే ఊసులాడ్డం

అలవడింది ఆ పిల్లాడికి. మఱి ఆరోఏట కవిత్వం కట్టాడూఅంటే ఆశ్చర్యం ఏముంది ?

ఓనాడు వాని మేనత్త మీనాక్షమ్మ, మంచి బాగా తోడెట్టిన గడ్డపెరుగు, గేదెపెరుగు, కోసివేసినట్లు, గరిటెతోతీసి వేస్తూవుంది. వీడికి చూడాస్తే అయిదోఏడు. ఆమెకు చూడాస్తే పెళ్ళి అయింది. అప్పుడే ఆయేడే అత్తింటికి కాపరానికొస్తూ తల్లి లేని పిల్లడు కదా యని కూడా ఈ విశ్వంభరాన్ని వెంటబెట్టు కొచ్చింది. వచ్చినప్పటినుంచి అతిగారాబంగా పెంచుతూ వుండేది. మీగడ పెరుగోనాడు, గడ్డపెరుగోనాడు, తియ్యటి పెరుగోనాడు, కమ్మటి పెరుగోనాడు, ఈలా పోస్తూ !

మనం అనుకునేనాడు, అంటేవోనాడు, తనకు మేనత్త గడ్డపెరుగు పోసేటప్పుడు యప్పటి కారేళ్లూ వచ్చాయేమో; మేనత్త కళ్ళల్లోకంటా చూస్తూ పోస్తె

" అత్త గడ్డపెరుగు - అంతులేని ఆకలి ; "

అంటూ ఇంకా పొయ్యమన్నాడు. " ఓరి భడవా ! కవిత్వం కడుతున్నావా నామీద " యని పెరుగు కంచంనిండాపోస్తు ప్రశ్నించింది ఇలా.

" మామ పెరుగుబుడ్డి మోస్తె ? " యని విశ్వంభరుడు తడుముకోకుండా వెంటనే,

" గొప్పగూని చాకలి " యని సమస్య పూరించినట్లు పదం పూర్తిచేశాడు.

వెంటనే ఆ మేనత్త ఆ మేనల్లుని రెండు బుగ్గలూ, నాని మూతిని పెరుగు తుడువకుండానే ముద్దెట్టుకుంటూ,

" రాధవంటి మేనత్త లోకంలో లేదోయీ !
చిన్ని కృష్ణుపోలికన్ను గీటు సుగుని లేదోయీ "

అంటూ విశాలతర ప్రేమ భరితఅయి మూర్ఛాంది మూర్ధం.

"అయితే నీ పేరు?"

"నా పేరు మీనాక్షి"

"నా పేరు?" "నీ పేరు విశ్వంభరుడు"

"మఱి మాఁవపేరు?" ఆయన్నే అడుగు వస్తున్నారు.

అంతలో మీనాక్షి భర్త పొలంలోంచి ఇంటికి వస్తూ—"ఏమిటా ముద్దు పెట్టుకోవడం కుఱ్ఱవెధవని?" యని అన్నాడు యత్కించిత్ అసూయతతో—విశ్వంభరుడు వెంటనే, మఱో యభిప్రాయం వానిలో ఉంటేగా; పొలంవేషంలో ఉన్న మాఁవ మీద కవిత్వం కట్టిపారేశాడు.

"ఫఫఫ ఛాఛాఛా - వలప చెద్దు వొంగుంది,
అడి అడి అడి టిరి టిరి టిరి - దాపచెద్దు కుంగింది."

అని.

"వాడికి మఱి పెరుగు పొయ్యొద్దు" అని మాఁవకు కోపంవచ్చి ఆర్డర్ వేశాడు. మాఁవ కోపం విశ్వంభరుడు లెక్క-చేయకుండా.

"స స స రి రి రి గ గ గ మ మ మ
ప ప ప ద ద ద ని ని ని స స స"

అని స్వరం వేశాడు. మామకు కోపంపోయి నవ్వు వచ్చింది.

మగని నవ్వుకు హెచ్చరిల్లి మీనాక్షి

"వరస వావి లేనప్పుడె - వయ్యారం పెరిగింది;
'పెరుగుబుడ్డి' ముదిమామిడి - కంచె మీద కొరిగింది."

అని నాట్యమాడ నారంభించింది. ఆమె నాట్యంతో అల్లుడు గిర్రున తిరుగుతూ

"స స స ని ని ని ద ద ద ప ప ప
మ మ మ గ గ గ రి రి రి స స స"

అని పాడాడు కూడాను.

మాఁవ మఱి చేసేదిలేక

"సంగీతం పొంగింది - సంసారం తొంగుంది"

అన్నాడు.

అంతేకాదు మాఁవయ్యా ఇంకావుంది అంటూ విశ్వం భరుడు

"అత్తకంపె బాగుంది - మాఁవ మొదటి బోగంది"

అని చంకలు కొట్టుకొన్నాడు.

భార్యా భర్త లిద్దఱూ "ఈ కుంకకే కవిత్వం కట్టడం ఎక్కణ్ణించి వచ్చిందా" అని ఆశ్చర్య పోసాగారు. ఇద్దఱూ కలిసి చిరంజీవి విశ్వంభరుని ఇంటికప్పు అందుకునేలా, పైకెత్తేశారు.

విశ్వంభరుని ఆనందానికి మఱి మేరలేక పోయింది.

అత్త గడ్డపెరుగు పోస్తె అంతులేని ఆకలి,
మాఁవ పెరుగుబుడ్డిమోస్తె గొప్పగూని చాకలి
రాధమించిన మేనత్త లోకంలో లేదోయీ
చిన్ని కృష్ణు పోలికన్ను గీటు సుగుని లేడోయి!
ఫ ఫ ఫ ఛొ ఛొ ఛో వలపపెద్దు వొంగుంది,
అడి అడి అడి టిరి టిరి టిరి దాపపెద్దు కుంగుంది
స స స రి రి రి గ గ గ మ మ మ
ద ద ద ప ప ప ని ని ని స స స
వరస వావిలేనపుడే వయ్యారం పెరిగింది,
పెరుగుబుడ్డి ముదిమామిడి కంచెమీది కొరిగింది

స స స ని ని ని ప స స ని ని ని
ప స స ద ద ద మ మ మ గ గ గ
రి రి రి స స స
సంగీతం పొంగింది సంసారం తొంగుంది
అత్తకంటె బాగుంది మావ మొదటి బోగంది. ”

.... .... .... .... ....

## మగాడే చూశాడనడమేమిటి ?

కథ వ్రాయకుండా కథకు పేరెట్టడం ఆ పేరెట్టిన వాక్యం మిక్కిలి విసురుగా యుండడంచూస్తే దానికి పూర్వమేదో సంగతి జరిగివుండాలి. ఆ విసురంతటితో ఆగకుండా ఇంకా ఏదో కసరులోకి మాటివుండాలి.

మనకు మన పూర్వజన్మంలో జరిగిన సంగతులు ఏమాత్రం జ్ఞాపకమో ఆ మాత్రమే జ్ఞాపకం, ఈ జన్మలో జరిగినప్పటికి కొన్నిసంగతులు కాంతారావుకు, కాని తరువాతి కసరు మాత్రం కాంతారావుని దారిపొడుగుతా విడిచిపెట్టలే. “ ఆడ వాళ్ళకుమాత్రం కళ్లులేవు ? వాళ్ళకుమాత్రం చూపులు లేవు ? వాళ్ళకుమాత్రం సహజంగా కొత్తో వింతగాచూడాలని వుండదూ? వాళ్ళకుమాత్రం ఆశ్చర్యభావం యనే యొకానొక భావంలేదూ ? వాళ్ళకుమాత్రం తెలిసికొందాం ఎవరా ఏమా అనే యొకానొక మహదాశయం ఎదకూపంలోంచి పైకుబికిరాదూ ? ” యని అట్టహాసంగా వీధంట నడుస్తూనే తోడి విద్యార్థితో హుషారీగా అనేస్తున్నాడు.